
TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 212 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శుక్రవారం.27.02.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# వంద తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:రాష్ట్ర వ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో (హైదరాబాద్ నగరం వెలుపల) తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఈ ఏడాది నుంచి ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. తరగతి గదులు, క్రీడా మైదానం, ఇతర అన్ని రకాల వసతులు, బోధనా సిబ్బంది, రవాణా సౌకర్యం కలిగి ఉన్న రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలోని ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్ తరహాలోనే ఈ వంద స్కూళు ఉండాలని నిర్దేశించారు. గురువారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. నాణ్యమైన విద్యకు చిరునామాగా తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని ఆయన తెలిపారు. ఇందుకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని సీఎం స్పష్టం చేశారు. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలల తరహాలో నిర్మించాలని ఇంజినీర్లను ఆదేశించారు. వీటి నిర్మాణంలో ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలనీ, ఏడాదిలో క్యూర్ పరిధిలో నిర్దేశించుకున్న 12ఇంటిగ్రేటెడ్ నూతన పాఠశాలల నిర్మాణం పూర్తి కావాలని సీఎం సూచించారు. నగరంలోని భారతీయ విద్యా భవన్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూళ్లలో ఉండే అన్ని వసతులు ఈ ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో ఉండాలని ముఖ్యమంత్రి తెలిపారు. క్యూర్‌లో అప్‌గ్రేడ్ చేయనున్న 17 పాఠశాలలు, అదనపు గదులు, ఇతర వసతులు కల్పించనున్న 164 పాఠశాలల పనుల్లో ఎటువంటి రాజీ పడకూడదని సీఎం స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో 99 రోజుల పాటు చేపట్టనున్న కార్యక్రమాల్లో వారం రోజులు విద్యా సంబంధిత అంశాలకు కేటాయించాలని సీఎం సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు.. పాఠశాలలు, కళాశాలలను సందర్శించి అవసరమైన వసతుల కల్పన, ఇతర అంశాలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.

సాంకేతికతకు అనుగుణంగా మార్పులు తేవాలి

కృత్రిమ మేధ (ఏఐ) ప్రపంచాన్ని శాసిస్తున్న నేపథ్యంలో పాఠశాల స్థాయి నుంచి దాని బోధనకు అవసరమైన చర్యలను తక్షణమే చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకునేలా ఏఐపై ఉపాధ్యాయులు, లెక్చరర్లకు స్వల్పకాలిక శిక్షణా తరగతులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఏఐతో ప్రపంచ వ్యాప్తంగా వచ్చే మార్పులను తెలుసుకొని దాని ద్వారా వచ్చే అవకాశాలు మన విద్యార్థులే అందిపుచ్చుకునేలా మన సన్నద్ధత ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. సాంకేతిక విద్యా విధానంలో అందుకు అనుగుణమైన మార్పులను తీసుకురావాలని కోరారు.

2026-2027 విద్యా సంవత్సరం నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అమలు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. బ్రేక్ ఫాస్ట్ అందజేతకు సంబంధించి అధికారులు, హరేకృష్ణ మిషన్ ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. బ్రేక్‌ఫాస్ట్‌తో పాటు ప్రతి విద్యార్థికి పాలు అందజేయాలనీ, ఇందుకు విజయా డెయిరీ నుంచి పాలను సేకరించాలని సీఎం ఆదేశించారు. అదే విధంగా విద్యార్థులకు ఎన్ని క్యాలరీలు అందజేస్తున్నామనేది తెలుసుకునేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని సూచించారు. పాఠశాల విద్యార్థులకు స్కూల్ యూనిఫాం, పుస్తకాలతో పాటు ఈ ఏడాది నుంచి స్కూల్ బ్యాగ్, పెన్నులు, పెన్సిళ్లు, షార్పనర్లు, రంగుల పెన్సిళ్లు, జామెట్రీ బాక్సులు, డిక్షనరీ, బూట్లు, సాక్సులు ఉండే కిట్ ఇవ్వాలని తెలిపారు. ఇందుకు సంబంధించిన మొత్తాన్ని బడ్జెట్‌లో పొందుపర్చేలా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు.

ఏఐ ఆధారిత కోర్సులు వెంటనే ప్రారంభించాలి

పాలిటెక్నిక్ కళాశాలలు, ఏటీసీల్లో ఏఐ ఆధారిత కోర్సులు వెంటనే ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. కాలం చెల్లిన కోర్సులను తొలగించాలన్నారు. పాలిటెక్నిక్, ఏటీసీల్లో కోర్సులు పూర్తి చేసిన వారికి వెంటనే వివిధ పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు లభించేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని విశ్వ విద్యాలయాలకు నిధులు కేటాయిస్తామని సీఎం తెలిపారు. ఇప్పటికే ఉస్మానియా యూనివర్సిటీకి రూ.1000 కోట్లు కేటాయించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. మిగతా యూనివర్సిటీలకు ఎంత నిధులు అవసరమనే దానిపై నివేదిక సమర్పించాలని ఉన్నత విద్యా మండలి చైర్మెన్ బాలకిష్టారెడ్డిని ముఖ్యమంత్రి ఆదేశించారు.ప్రయివేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు సంబంధించి తెలంగాణ ప్రయివేటు పాఠశాలల ఫీజు రెగ్యులటరీ మానిటరింగ్ కమిషన్ తమ నివేదికలోని అంశాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఎదుట ఉంచింది.

# పేదలపై ప్రతాపం..పెద్దలపై ప్రేమా?



గాంధీచౌక్ : అమృత్ తెలంగాణ:కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం కాదని, కుంభకోణాల రాజ్యమని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు ఇప్పటికే కోట్లాది రూపాయల పలు కుంభకో ణాలకు తమ పార్టీ వెలుగులోకి తెచ్చిందని తెలిపారు. పేదల పట్ల దమనకాండ చేస్తున్న ప్రభుత్వం పెద్దలకు మాత్రం ఊడిగంచేస్తున్నదని మండిపడ్డారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని వెలుగుమట్ల భూదాన్ భూముల నిర్వాసితుల ఇండ్లను పరిశీలించేందుకు ఖమ్మంనగరానికి గురువారం ఆయన వచ్చారు.

సంఘటన స్థలాన్ని సందర్శించి బాధితులతో మాట్లాడి ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బుల్డోజర్ పాలన నడుస్తున్నదని ఆరోపించారు. హైదారాబాద్‌లో కూడా వికలాంగుల ఇండ్లను కూడా కూలగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంధువులే కబ్జాదారులు అని, రేవంత్ ప్రభుత్వం వారికి కొమ్ము కాస్తూ పేదలను మాత్రం వీధుల పాలు చేస్తుందని అన్నారు. గాంధీనే ఆదర్శమని చెప్పుకునే రేవంత్‌రెడ్డి పేదల వుసురు పోసుకుంటూ గాడ్సేలా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం భూదాన్ నిర్వాసితుల విషయంలో తప్పు చేయకపోతే మంత్రులు సంఘటనా స్థలాన్ని ఎందుకు సందర్శించడం లేదని ప్రశ్నించారు.

అసలు భూదాన్ భూమి అంటేనే దానంగా ఇచ్చే భూమి అన్నారు. అటువంటి భూమిలో పేదల ఇండ్లు కూల్చడం ప్రభుత్వ దమనకాండకు నిదర్శనమన్నారు. రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, మన ప్రభుత్వంలో ఇండ్లు నిర్మించి గృహ ప్రవేశం చేయించే బాధ్యత తనదేనన్నారు. అప్పటి వరకు బాధితుల పక్షాన న్యాయ పోరాటం చేస్తామన్నారు. బాధితులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్, పార్టీ ఖమ్మం, భద్రాద్రి జిల్లాల అధ్యక్షులు తాతా మధు, రేగా కాంతారావు, సీనియర్ నాయకులు గుండాల కృష్ణ, నగర అధ్యక్షులు పగడాల నాగరాజులతో పాటు పలువురు రాష్ట్ర, జిల్లా, నగర నాయకులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ విధివిధానాల నివేదిక ఇవ్వండి

హైదరాబాద్ : రాష్ట్రంలో అమలుల్లోకి తీసుకొచ్చిన మీడియా అక్రిడిటేషన్ విధానం వివరాలను, విధివిధానాలు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జీఏడీ ముఖ్యకార్యదర్శి, సమాచార శాఖ కమిషనర్, మీడియా అకాడమీ చైర్మెన్‌లకు నోటీసులు జారీ చేసింది. కేసు తదుపరి విచారణను ఏప్రిల్ 8కి వాయిదా వేసింది. అక్రిడిటేషన్ అర్హతలపై ప్రభుత్వం జారీ చేసిన జీవోను హైటెక్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్, తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్, క్రియేటివ్ ఇండియా బ్రాడ్‌కాస్టింగ్ ప్రయివేట్ లిమిటెడ్ వేసిన మూడు పిటిషన్లను చీఫ్ జస్టిస్ అపరేశ్‌కుమార్‌సింగ్, జస్టిస్ జీఎం మొహియుద్దీన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ గురువారం విచారించింది.

కేబుల్, డిజిటల్ మీడియా సంస్థలకు నిర్ణయించిన ప్రమాణాలు అన్యాయమనీ, రాజ్యాంగ హక్కులకు విరుద్ధమని పిటిషనర్ల అడ్వొకేట్ వాదించారు. అక్రిడేషన్ దరఖాస్తుల గడువు ఈ నెల 28తో ముగిస్తుందనీ, గడువు సమీపిస్తున్నందున జీవో అమలుపై తక్షణం నిలుపుదల చేస్తూ స్టే విధించాలని కోరారు. దీనికి ప్రతిస్పందించిన ప్రభుత్వ న్యాయవాది, ప్రస్తుత అక్రిడిటేషన్ కార్డుల చెల్లుబాటు రెండు నెలలు పొడిగించినట్టు చెప్పారు. కౌంటర్ దాఖలుకు నాలుగు వారాల గడువు ఇచ్చిన కోర్టు, కౌంటర్ తర్వాత పిటిషనర్లు రెండు వారాల్లో తమ రిప్లైలు సమర్పించాలని ఆదేశించింది. ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నిక జరిగిందో లేదో చెప్పండి : రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఆదేశం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నికల ప్రక్రియపై స్పష్టత ఇవ్వాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది. ఎన్నికలు నిర్వహించారా లేదా, ఫలితాలు ప్రకటించారా అనే దానిపై స్పష్టత ఇవ్వాలంది.

# బీఆర్ఎస్ అవినీతికి బీజేపీ సహకారం



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: బీఆర్ఎస్ సర్కారుకు కాళేశ్వరం ప్రాజెక్టు ఏటీఎంలా మారిందంటూ విమర్శలు గుప్పించిన బీజేపీ నాయకులే ఇప్పుడు అదే పార్టీకి సహకరిస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. కాళేశ్వరం అక్రమాలపై సీఐబీ విచారణకు అసెంబ్లీలో తీర్మానం చేసినప్పటికీ కేంద్రప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. దానిపై విచారణ కమిటీని నియమించామనీ, ఆ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ చేపట్టాలని కేంద్రాన్ని కోరామని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ ఫెవికాల్ బంధం వల్లే సీబీఐ విచారణ ముందుకు సాగడం లేదని విమర్శించారు. గురువారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, జి వివేక్ వెంకటస్వామి, ఎంపీలు బలరాంనాయక్, రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితో కలిసి విలేకర్లతో మాట్లాడారు.

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నుంచి ఇప్పటివరకు జరిగిన పార్లమెంటు, ఉప ఎన్నికలు, పంచాయతీరాజ్, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టడాన్ని బీఆర్ఎస్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. కడుపులో విషం పెట్టుకుని ప్రజా ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దానికి బీజేపీ నేతలు వంతపాడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్‌ను కాదని కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టిందని అన్నారు. ఆ ప్రాజెక్టును ఎనిమిదో వింతగా ప్రచారం చేసిందని గుర్తు చేశారు. ఆ ప్రాజెక్టును టూరిస్టు కేంద్రంగా మార్చేందుకు బస్సులు పెట్టి తీసుకెళ్లారని, చివరికి అది పేకమేడల్లా కూలిందని ఎద్దేవా చేశారు. మార్చి16 నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ప్రతిపక్ష నేత కేసీఆర్, బావ బావమరుదులు వచ్చి మాట్లాడాలని సూచించారు. దానిపై రాష్ట్ర ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉందన్నారు.

బీఆర్ఎస్ హయాంలో ప్రతిపక్ష కాంగ్రెస్ మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సమగ్రంగా చర్చించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రెడీగా ఉందని చెప్పారు. రూ.1.40 లక్షల కోట్లతో డీపీఆర్ సిద్ధం చేసిన బీఆర్ఎస్...దాన్ని రూ.1.80 లక్షల కోట్లకు బడ్జెట్ పెంచిందని తెలిపారు. నాలుగేండ్లలో 168 టీఎంసీల నీరు ఇస్తామని చెప్పి వంద టీఎంసీలను మాత్రమే ఇచ్చిందన్నారు. మిగతా నీటిని సముద్రం పాలుజేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి వర ప్రదాయినిగా పేరొందిన ప్రాణహిత చేవెళ్ల పెండింగ్ పనులను కొనసాగించలేదని చెప్పారు. చాలా చోట్ల పిల్ల కాల్వలను కూడా తవ్వలేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి చేసిన అప్పుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 48వేల కోట్లు రీపేమెంట్ చేసిందన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రమైన ఆర్థికభారం పడుతోందని తెలిపారు. అయినప్పటికీ ప్రజాసంక్షేమాన్ని కొనసాగిస్తూ... ముందుకు పోతున్నామని చెప్పారు.

ఉత్తర తెలంగాణకు అన్యాయం : మంత్రి పొన్నం

బీఆర్ఎస్ ప్రభుత్వం నీటి ప్రాజెక్టుల విషయంలో ఉత్తర తెలంగాణకు పూర్తిగా అన్యాయం చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 196 టీఎంసీల నీరు ఇస్తామని చెప్పి 168 టీఎంసీలకు పరిమితం చేసిందని విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని చెప్పారు. తమ ప్రభుత్వం వచ్చాక బీఆర్ఎస్ సర్కారు చేసిన అప్పులపై శ్వేతపత్రం విడుదల చేసిందని తెలిపారు. మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ బీఆర్ఎస్ అవినీతికి పాల్పడిందన్నారు. దేశంలోని ప్రాంతీయ పార్టీల్లో బీఆర్ఎస్ ధనిక పార్టీగా మారిందని చెప్పారు.

# గ్రంథాలయాలను విస్మరిస్తే విజ్ఞానానికి మూలాలే క్షీణిస్తాయి.

ఇవి జ్ఞాన భాండాగారాలుగా, సమాజంలో అవగాహనను పెంచుతూ యువతకు మార్గదర్శకాలుగా నిలుస్తాయి. గ్రంథాలయాల పాత్రగ్రంథాలయాలు విజ్ఞానాన్ని సమాజానికి అందించే కీలక కేంద్రాలు. స్వాతంత్ర్యోద్యమం నుంచి నేటి వరకు ప్రజల్లో జాగృతి, పోటీపరీక్షా సిద్ధతకు ఇవి దోహదపడుతున్నాయి. డిజిటల్ యుగంలో కూడా పుస్తక సంపద ద్వారా నైపుణ్యాలు పెంచుకోవడానికి ఇవి అవసరం. సవాళ్లుప్రస్తుతం గ్రంథాలయాలు మౌలిక సదుపాయాలు, పుస్తకాల కొరత, సిబ్బంది లేకపోవడంతో కుంటున్నాయి. ఆర్థిక నిధులు సరిగా కేటాయించకపోవడం, పాఠకుల నిర్లక్ష్యం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో చాలా మూతపడుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో సెస్ పన్ను ఉన్నప్పటికీ, దాన్ని సమర్థవంతంగా ఉపయోగించకపోవడం శోచనీయం. పరిష్కారాలుప్రభుత్వాలు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి, జూ= నిధులు కేటాయించాలి. డిజిటల్ గ్రంథాలయాలు, ఆధునిక పుస్తకాలు జోడించి పాఠకులను ఆకర్షించాలి. యువతను ప్రోత్సహించడం వల్ల సమాజ అభివృద్ధికి ఇది మార్గం..

గ్రంథాలయాలు సమాచార యుగంలో జ్ఞానాన్ని ఎవరైనా, ఎక్కడి నుంచైనా సులభంగా పొందేలా చేస్తాయి. తెలుగు సహా భారతీయ భాషల్లో కోట్లాది పుస్తకాలు అందుబాటులో ఉండటం వాటి ప్రత్యేకత. ప్రధాన ప్రయోజనాలుఖరీదైన పుస్తకాలు కొనాల్సిన అవసరం లేకుండా, మొబైల్ లేదా కంప్యూటర్ ద్వారా డౌన్‌లోడ్ చేసి చదవవచ్చు. పరిశోధకులు, విద్యార్థులు తమ చోటే ఏదైనా సమాచారం శోధించి పొందుతారు; పోటీపరీక్షలు, కెరీర్ గైడెన్స్‌కు ఉపయోగపడతాయి. కరోనా వంటి సంక్షోభాల్లో గ్రంథాలయాలు మూతపడినా, డిజిటల్ యాక్సెస్ విజ్ఞానాన్ని అందించింది. తెలంగాణలో చిహ్నాలుతెలంగాణలో వికారాబాద్, కామరెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఇంటిగ్రేటెడ్ డిజిటల్ పబ్లిక్ లైబ్రరీలు (IDPL) ద్వారా వేలాది మంది యువతకు ICT శిక్షణ, కెరీర్ గైడెన్స్ లభించింది. జాతీయ డిజిటల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా (NDLI) ద్వారా 4 కోట్లకు పైగా పుస్తకాలు ఉచితంగా అందుబాటు. డిజిటల్ సామర్థ్యం పెంచడానికి లైబ్రేరియన్లకు శిక్షణలు ఇస్తున్నారు. సవాళ్లుఇంటర్నెట్ సదుపాయాలు, డిజిటల్ లిటరసీ కొరత వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పూర్తి ఉపయోగం జరగట్లేదు. లైబ్రరీలు డిజిటలైజేషన్ పాలసీలు రూపొందించి, బడ్జెట్ కేటాయించాలి.

తెలంగాణలో గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అధునాతన మోడల్ గ్రంథాలయాలు, పాఠశాలల్లో లైబ్రరీల ఏర్పాటు వంటి ప్రణాళికలు అమలు చేస్తోంది. ఇటీవలి ప్రణాళికలు జిల్లా స్థాయి భవనాల నిర్మాణం, రీవ్యాంప్ పై దృష్టి పెట్టాయి. ప్రధాన ప్రణాళికలుతొలిమెట్టు కార్యక్రమం కింద అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాలు ఏర్పాటు, ప్రతి లైబ్రరీకి 120౦ పుస్తకాలు అందించడం జరుగుతోంది. తెలంగాణ పౌర గ్రంథాలయ చట్టం 2015 ప్రకారం జిల్లా కేంద్ర గ్రంథాలయాలకు రూ.2-4 కోట్లు ఖర్చుతో మోడల్ లైబ్రరీలు నిర్మిస్తున్నారు. కరీంనగర్‌లో 12 గుంటల స్థలం, రూ.1.50 కోట్లతో జిల్లా గ్రంథాలయం ఏర్పాటు ప్రణాళిక ఉంది. ఇటీవలి అభివృద్ధి2026లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మా ప్రకారం, హైదరాబాద్ గ్రంథాలయాలను రీవ్యాంప్ చేసి చర్చా, ఐడియా ఎక్స్ఛేంజ్ కేంద్రాలుగా మార్చాలని ప్రణాళిక. 23 జిల్లాల్లో కొత్త భవనాలు, కంప్యూటర్ ల్యాబ్‌లు, ఏసీ రీడింగ్ రూమ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర పౌర గ్రంథాలయ పరిషత్ పుస్తకాల సరఫరా, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్లాన్‌లు రూపొందిస్తోంది. సవాళ్లు మరియు సూచనలులైబ్రరీ సెస్ బకాయిలు చెల్లించడం, హ్యూమానిటీస్ గ్రంథాలయాల ప్రోత్సాహం అవసరం. ప్రభుత్వం డెడ్‌లైన్‌లు సెట్ చేసి పునర్జీవనం చేయాలి.

తొలిమెట్టు కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటు మంచి ప్రగతి సాధించింది. 2025 నాటికి 21,519 పాఠశాలల్లో పుస్తకాల సెట్లు అందుబాటులో ఉన్నాయి. ప్రగతి వివరాలుతొలిమెట్టు కింద 5 వేల ప్రభుత్వ పాఠశాలల్లో (ప్రాథమికోన్నత, ఉన్నత) గ్రంథాలయాలు ఏర్పాటు, ప్రతి ఒక్కటికి 120౦ పుస్తకాలు, మొత్తం 6 లక్షల పుస్తకాల ముద్రణ పూర్తి. ప్రతి రోజు 15 నిమిషాల రీడింగ్ తప్పనిసరి చేసి, పఠన శక్తి పెంపొందించారు. రూమ్ టు రీడ్ వంటి సంస్థలు 170 పాఠశాలల్లో 3 వారాల రీడింగ్ క్యాంపెయిన్‌లు నిర్వహించాయి. సవాళ్లుపుస్తకాలు ఉన్నప్పటికీ శాశ్వత లైబ్రేరియన్లు లేకపోవడం వల్ల నిర్వహణ సమస్యలు ఉన్నాయి. పుస్తకాలు మూలనపడే పరిస్థితి ఏర్పడుతోంది. సిబ్బంది కరవును పరిష్కరించాలి.



ఎస్ అమృత్
అమృత్ తెలంగాణ తెలుగు దినపత్రిక ఎడిటర్
సెల్ నంబర్9849973404

# గోదావరి పుష్కరాల నిర్వహణకు పటిష్ట ప్రణాళికలు రూపొందించాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




సంబంధిత అధికారులకు గోదావరి పురస్కారాలపై ముందస్తు సమావేశం నిర్వహించి సూచనలు ఇస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 26 అమృత్ తెలంగాణ గోదావరి నది పుష్కరాల నిర్వహణకు ఇప్పటినుంచే పటిష్ట ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రానున్న గోదావరి పుష్కరాలు నిర్వహణకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంను దర్శించుకోవడానికి, అలాగే గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు.

వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ప్రాంతాల వారీగా పార్కింగ్ సౌకర్యాలు కల్పించాలని, పుణ్యస్నానాలకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా చూడాలని ఆదేశించారు. భక్తులకు వసతి, త్రాగునీరు, శాశ్వత, మొబైల్ టాయిలెట్లు, లైటింగ్ తదితర మౌలిక సదుపాయాలు సమకూర్చాలని పేర్కొన్నారు. పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం చేపట్టాలని, జిల్లాలోని అన్ని పుష్కర ఘాట్ల వద్ద తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. చేపట్టిన పనులను సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలించాలని తెలిపారు.

జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, పుష్కరాల సందర్భంగా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని, పటిష్ట నిఘా ఉంచుతామని వివరించారు. భక్తులు సౌకర్యవంతంగా పుణ్యస్నానాలు పూర్తి చేసుకునేలా పోలీసు శాఖ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఏఎస్పీలు రాజేష్ మీనా, సాయికిరణ్, డిపివో శ్రీనివాస్, ఈఈ ఆర్‌డబ్ల్యూఎస్ సందీప్, బాసర ఆలయ ఈవో విజయ రామారావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చదువుతో సాగితే విజయం మన సొంతం

## టెన్త్ విద్యార్థులకు ప్రేరణాత్మక సదస్సులో మాట్లాడిన ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ సురేష్ అల్లాడి.....

నిర్మల్ జిల్లా మామడ ఫిబ్రవరి 26 అమృత్ తెలంగాణ మామడ మండలంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ప్రత్యేకంగా “ప్రేరణాత్మక సెషన్” నిర్వహించారు. ఈ కార్యక్రమం జెడ్పి హెచ్ఎస్ మమడ పాఠశాలలో జరిగింది. కార్యక్రమంలో కేజీబీవీ మమడ, ఎంజేపీ మమడ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ సురేష్ అల్లాడి (అల్లాడి మైండ్ క్లినిక్) విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమని, సమయపాలన, పునరావృత అభ్యాసం, ప్రశాంతమైన మనస్థితి విజయానికి ప్రధాన మూలకాలు అని పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఒత్తిడిని అధిగమించేందుకు ధ్యానం, లోతైన శ్వాసాభ్యాసం చేయాలని సూచించారు. సమతుల్య ఆహారం తీసుకోవడం, తగినంత నిద్రపోవడం, మొబైల్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని వివరించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ధేశించుకుని క్రమబద్ధమైన చదువుతో ముందుకు సాగితే విజయం సాధ్యమని ప్రేరణాత్మకంగా తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొని, పరీక్షల్లో అనుసరించాల్సిన విధానాలు, ప్రశ్నాపత్రం విశ్లేషణ, సమాధానాల రచనా పద్ధతులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో కొత్త ఉత్సాహం నింపబడగా, పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనే నమ్మకం పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.



టెన్త్ విద్యార్థులకు ప్రేరణత్మక సెషన్ లో డాక్టర్ సురేష్ అల్లాడి

# రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు




మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. హైదరాబాద్ నుండి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరిన మంత్రి, జిల్లాలోని భీంపూర్, బోరజ్ మండలాల పరిధిలో గల హట్టిఘాట్ పంప్ హౌస్, చనాకా–కోరాట బ్యారేజ్ ప్రాంతాలను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. అనంతరం హట్టిఘాట్ పంప్ హౌస్ వద్ద క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రాజెక్టు పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆదిలాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సమృద్ధిగా సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. చనాకా–కోరాట బ్యారేజ్ ద్వారా చేకూరే సాగునీటి ప్రయోజనాలపై ఇంజనీరింగ్ అధికారులతో సమగ్రంగా చర్చించి పలు సూచనలు చేశారు. ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచి నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రాజెక్టులకు సంబంధించిన సమగ్ర వివరాలు, జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని మంత్రికి వివరించారు. ఈ పర్యటనలో రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, పి. సుదర్శన్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ కె. శశాంక, ఆదిలాబాద్ ఎంపీ జి. నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎస్పీ అఖిల్ అఖిల్మ మహాజన్, అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, విద్యుత్ శాఖ ఎస్ ఈ శేషరావ్ రాథోడ్, ఆర్డీఓ స్రవంతి, తహసిల్దార్లు శ్రీనివాస్, రాజేశ్వరి, నలందప్రియ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శుద్ధ వాగు తీరాన ఘనంగా గంగా మాత విగ్రహ ప్రతిష్టాపన

## భాజా భజంత్రీలు మంగళ హారతులతో పెద్ద ఎత్తున తరలిన గంగపుత్రులు.,..

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఫిబ్రవరి 26 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంలోని శుద్ధ వాగు వద్ద గంగా మాత విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. స్థానిక గంగపుత్రుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు

ప్రతిష్టాపనలో భాగంగా స్థానిక అర్చకులు నరహరి , రతన్ శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య, మంగళ వాయిద్యాల మోతతో వాగు తీరం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. గంగమ్మ తల్లికి ప్రత్యేక అభిషేకాలు, హోమాలు నిర్వహించి, విగ్రహాన్ని ప్రతిష్టించారు.



గంగామాతకు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

భక్తుల సందడి

ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం నాయకులు, సభ్యులు , గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామ దేవతగా, జీవనాధారమైన నీటి తల్లిగా కొలిచే గంగా మాత విగ్రహాన్ని ప్రతిష్టించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు.

# బాధలో ఓదార్పు ... బాధిత కుటుంబాన్ని పరామర్శించిన డిసిసి మాజీ అధ్యక్షులు శ్రీహరి రావు

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఫిబ్రవరి 26 అమృత్ తెలంగాణ ఇటీవల కత్తర్ దేశంలో మరణించిన పాలకుర్తి మోహన్ రావు కుటుంబ సభ్యులను నిర్మల్ నియోజకవర్గం ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు గురువారం పరామర్శించారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి, ఉప సర్పంచ్ ప్రభాకర్, నాయకులు అజీమ్, కొండ్ర రమేష్, తదితరులు పాల్గొన్నారు



బాధిత కుటుంబాన్ని పరామర్శించిన డిసిసి మాజీ అధ్యక్షులు శ్రీహరి రావు

# రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి హైదరాబాద్ నుండి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరిన మంత్రి, భీంపూర్, బోరజ్ మండలాల పరిధిలోని హట్టిఘాట్ పంప్ హౌస్, చనాకా–కోరాట బ్యారేజ్ ప్రాంతాలను ఏరియల్ సర్వే ద్వారా క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం హట్టిఘాట్ పంప్ హౌస్ వద్ద క్షేత్రస్థాయిలో పర్యటించి, ప్రాజెక్టు పనుల పురోగతిపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టు సందర్శన అనంతరం, బాల్య వివాహాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం చేపట్టిన “అభయ” కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. “చిన్నారి బాల్యాన్ని కాపాడుకుందాం -- బాల్య వివాహాలను నిలుపుదల చేద్దాం” అనే నినాదంతో రూపొందించిన ఈ కార్యక్రమం ద్వారా బాల్య వివాహ నిరోధక చట్టం--2006పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించనున్నారు. ఈ సందర్భంగా చట్టానికి సంబంధించిన వివరాలు, అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లు (1098, 112, 100) పొందుపరిచిన ప్రత్యేక పోస్టర్లను మంత్రి ఆవిష్కరించారు. బాల్య వివాహాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారులు వేమ నరేందర్ రెడ్డి, పి. సుదర్శన్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ కె. శశాంక, ఆదిలాబాద్ ఎంపీ జి. నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, మున్సిపల్ చైర్ పర్సన్ అనూష, జిల్లాకలెక్టర్ రాజర్షి షా,ఎస్పీఅఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, విద్యుత్ శాఖ ఎస్ఈ శేషరావ్ రాథోడ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి మిల్క్, ఆర్డీఓ స్రవంతి, తహసిల్దార్లు శ్రీనివాస్, రాజేశ్వరి, నలందప్రియ తదితరులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




# లోకేశ్వరం నుండి సికింద్రాబాద్ కు బస్సు సౌకర్యం .....

## ప్రారంభించిన ఆర్టీసీ అధికారులు . ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి .....




లోకేశ్వరం నుండి సికింద్రాబాద్ వెళ్తున్న బస్సు

నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఫిబ్రవరి 26 అమృత్ తెలంగాణ లోకేశ్వరం మండల ప్రయాణికులకు ఆర్టీసీ అధికారులు శుభవార్త తెలిపారు. లోకేశ్వరం నుండి సికింద్రాబాద్ (జే.బీ.ఎస్.)కు బస్సు ట్రిప్పును ప్రారంభించనున్నారు. ఈ సౌకర్యాన్ని గురువారం నుండి ప్రారంభించడం జరిగిందని. ప్రతి రోజూ ఉదయం 5 :00...గంటలకు లోకేశ్వరం మండల కేంద్రం నుంచి మొదలై 11:20 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుందని, ఈ సౌకర్యాన్ని మండల వాసులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు తెలిపారు.

# డ్వాక్రా నూతన భవనా నిర్మాణానికి భూమి పూజ...




డ్వాక్రా నూతన భవనా నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న సర్పంచ్ చెంద్యాల మురళి

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఫిబ్రవరి 26 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని ఆర్లీ గ్రామంలో గురువారం సర్పంచ్ చెంద్యాల మురళి, చేతుల మీదుగా 10 లక్షలతో (వివో)నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భోజరామ్ పటేల్,మాజీ ఎంపీటీసీ మగ్గిడి భోజన్న, డిసిసి డైరెక్టర్ వెంకటేష్, ఉప సర్పంచ్ రాకేష్ పటేల్, డీలర్ సాయినాథ్ పటేల్, సుధాకర్, మగ్గిడి ప్రభాకర్, మగ్గిడి అశోక్,

# బాల్య వివాహ రహిత జిల్లాగా ఆదిలాబాద్‌ను నిలిపేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా




సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



హాజరైన అధికారులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లాను బాల్య వివాహ రహితంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. గురువారం స్థానిక రెవెన్యూ గార్డెన్ లో బాల్య వివాహ నిరోధక అధికారులకు నిర్వహించిన అభయ అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ, మండల మరియు పట్టణ స్థాయిల్లో బాలల సంరక్షణ కమిటీలు ప్రతి నెలా విధిగా సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. సమావేశాల మినిట్స్ బుక్‌ను పక్కాగా నిర్వహించాలని, బాధ్యతల మార్పిడి సమయంలో ఈ రికార్డులను అప్పగించాలని స్పష్టం చేశారు. కేవలం గణాంకాలకే పరిమితం కాకుండా, బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్న 'హాట్ స్పాట్' ప్రాంతాలను గుర్తించి, అక్కడ వివాహాలు జరగడానికి గల మూల కారణాలను విశ్లేషించాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కళా జాతరలు, రంగోలి పోటీలు, వ్యాస రచన పోటీలు, ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. వివాహాలకు సహకరించే పురోహితులు, ఇమామ్‌లు, టెంట్ హౌస్ నిర్వాహకులు, క్యాటరర్లు, శుభలేఖలు ముద్రించే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఎఫ్.ఐ.ఆర్ (ఖీ×=) నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. బాల్య వివాహాల గురించి సమాచారం ఇచ్చే వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు. బాల్య వివాహ రహిత పంచాయతీలను ప్రకటించేందుకు 'బాల వివాహ ముక్త భారత్' పోర్టల్‌లో వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ఉత్తమంగా పనిచేసే పంచాయతీ కార్యదర్శులకు, అధికారులకు జిల్లా యంత్రాంగం తరపున ప్రశంసా పత్రాలు, అవార్డులు అందజేస్తామని, బాల్య వివాహ రహిత జిల్లాగా ఆదిలాబాద్‌ను నిలిపేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఆయన కోరారు. అనంతరం బాల్య వివాహాల నిషేధం పై సీఎంపిఓ లతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేసి, కార్యక్రమానికి సంబంధించిన సెల్ఫీ పాయింట్ వద్ద అధికారులతో కలిసి ఆయన ఫోటోలు దిగారు. ఈ అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి మిల్కా, డీసీపీఓ రాజేంద్ర ప్రసాద్, చైల్డ్ ప్రొటెక్షన్ కమిటి సభ్యులు సభ్యులు బాల్ చందర్, వెంకటస్వామి, సమీర్ ఖాన్, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, సిడిపిఓలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ×జూా, 1098, సఖి కేంద్రం, సూర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ సమీక్ష




అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి వచ్చే ఏడాది జరగనున్న గోదావరి నది పుష్కరాల సందర్భంగా జిల్లాలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఈరోజు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా గుర్తించిన మొత్తం 19 పుష్కర ఘాట్‌లకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని జనసందోహ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, పార్కింగ్ సదుపాయాలు,వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ,జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు, భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, భైంసా ఏ ఎస్పీ రాజేష్ మీనా ఐపీఎస్, నిర్మల్ ఏ ఎస్పీ సాయి కిరణ్, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సీసీ కల్వట్ నిర్మాణానికి భూమిపూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



భూమి పూజ చేస్తున్న శాసనసభ్యులు అనిల్ జాదవ్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ నేరడిగొండ మండలంలోని పెద్దమ్మ రోడ్డు వాగు పై 20 లక్షల రూపాయల వ్యయంతో సీసీ కల్వట్ నిర్మాణానికి భూమిపూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండాలనే ఉద్దేశంతోనే కల్వట్ నిర్మాణానికి భూమిపూజ చేయడం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నీలిమ రవీందర్ రెడ్డి మాజీ ఎంపీపీ సజన్,మాజీ జడ్పీటీసీ జహీర్,మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, నానక్ సింగ్ మరియు వివిధ గ్రామాల సర్పంచులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు..!!

# జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా.

**నిరుద్యోగ యువతీ యువకులకు సువర్ణావకాశం.**
**2000 పైగా ఉద్యోగ అవకాశాలు.**
**50 కి పైగా పాల్గొననున్న కంపెనీలు.**
**13 వేల నుండి 40 వేల వరకు వేతనం అవకాశం.**
**హైదరాబాద్,ఆదిలాబాద్, నిర్మల్, ఆర్మూర్, మంచిర్యాల్, నిజామాబాద్, మహారాష్ట్ర, మరియు పలు జిల్లాలలో ఉద్యోగ అవకాశాలు.**
**మార్చి 10 ఆదిలాబాద్ ఏఆర్ హెడ్ క్వార్టర్ లో మెగా జాబ్ మేల ఏర్పాటు.**
**పోస్టర్ను ఆవిష్కరించిన జిల్లా ఇన్చార్జి మినిస్టర్ జూపల్లి కృష్ణారావు, ముఖ్యమంత్రి సలహాదారు వేమ్ నరేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ.**
https://docs.google.com/forms/d/e/1FAIpQLScKBZmAt_Lw0DZ5X_FAFa3dw6mH7Cvf1ytY1ZSzgBvWmNiqKg/viewform **అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవలసిన లింక్.**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**


Mega Job mela at Adilabad on March 10 (Tuesday) Conducting by Dist. Police Department (ఆదిలాబాద్ జిల్లా పోలీస్ శాఖ నిర్వహిస్తున్న మెగా ఉద్యోగమేళా) Candidate Registration form

Jobs available from 7th - Any Graduate
Venue : Police Head Quarters, Adilabad
Jobmela Timings : 09.00am-5.00pm
For Support Call 9000937805 (Chander HR)
Carry 5 Resumes / Bio-Data forms

* Indicates required question

Do you belong to which area Police Station *
(Mention nearby Police Station)







పోస్టల్ ఆవిష్కరిస్తున్న ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు మరియు ముఖ్యంగా ఆదివాసి యువతి యువకులకు అభివృద్ధి చెందాలనే సదుద్దేశంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మార్చి పదవ తారీఖున జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు భారీ స్థాయిలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకొని ఉద్యోగ అవకాశాలను పొందవలసిందిగా సూచించారు. ఈ జాబ్ మేళా నందు 50 కి పైగా కంపెనీల ద్వారా రెండు వేలకు పైగా ఉద్యోగాలను కల్పించనున్నట్లు తెలిపారు. వారి వారి చదువులను బట్టి, ఉద్యోగాన్ని బట్టి, స్థాయిని బట్టి, ఇంటర్వ్యూలో వచ్చిన మార్కుల ఆధారంగా జీతభత్యాలు 13 వేల నుండి 40,000 వరకు ఉండనున్నట్లు తెలిపారు. ఈరోజు జిల్లా కు విచ్చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు మరియు రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు మరియు ముఖ్యమంత్రి సలహాదారులు వేమ్ నరేందర్ రెడ్డి మరియు సుదర్శన్ రెడ్డిలు, ఆదిలాబాద్ ఎంపీ జీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మరియు పుర ప్రముఖులు కలిసి పోస్టర్ను ఆవిష్కరించారు. నిరుద్యోగ యువతీ యువకులకు వచ్చిన ఈ సదవకాశాన్ని వినియోగించుకొని ఉద్యోగాన్ని సాధించాలని తెలిపారు. ఈ ఉద్యోగాలు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంతో పాటు హైదరాబాద్, నిర్మల్, ఆర్మూర్, మంచిర్యాల్, ఉట్నూర్, నిజామాబాద్, మహారాష్ట్రలతో పాటు పలు జిల్లాలలో ఈ ఉద్యోగాలు చేసే అవకాశం ఉన్నట్లు తెలిపారు. పోస్టర్లో ఇచ్చినటువంటి క్యూఆర్ కోడ్ ఆధారంగా నిరుద్యోగులు తమ వివరాలతో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో వ్యక్తిగత వివరాలు వారి పేరు, మొబైల్ నెంబర్, ఇమెయిల్ అడ్రస్, ఎక్స్పీరియన్స్, టెక్నికల్ స్కిల్స్, డ్రైవింగ్ స్కిల్స్ తదితర వివరాలను పొందుపరచవలసి ఉంటుందని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు తమ స్థాయిలకు తగ్గట్టు ఉద్యోగాలను ఎంచుకోవచ్చు అని సూచించారు. ఈ ఉద్యోగ అవకాశాలు ప్రతి ఒక్కరికి ఉన్నందున నిరుద్యోగులు ఈ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. https://docs.google.com/forms/d/e/1FAIpQLScKBZmAt_Lw0DZ5X_FAFa3dw6mH7Cvf1ytY1ZSzgBvWmNiqKg/viewform తెలియజేసిన లింకును ఉపయోగించి అభ్యర్థులు తమ రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, డీఎస్పీ పోతారం శ్రీనివాస్, సిఐలు ప్రేమ్ కుమార్, జి శ్రావణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి





పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా మామడ ఫిబ్రవరి 26 అమృత్ తెలంగాణ మామడ మండల కేంద్రంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ మేరకు మామడ గ్రామంలో రూ. 20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. రూ. 10 లక్షలతో వా.ఎ.+ (ఎ.వా)భవన నిర్మాణానికి, రూ. 10 లక్షలతో వా.ఎ.+ (ఎ.వా) వర్క్ షెడ్ నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు శంకుస్థాపన చేశారు. అనంతరం మండలంలో అకాల వర్షాలు, వడగళ్ళ వర్షాల కారణంగా ఎంత మేరకు పంట నష్టం వాటిల్లిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పూర్తి స్థాయిలో నివేదిక రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రకళ సురేందర్, ఉప సర్పంచ్ ప్రవీణ్, సీనియర్ నాయకులు బాపు రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొంద్ర రాజారెడ్డి, మండల అధ్యక్షులు రంజిత్, తో పాటు మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు మహిళా సంఘాల సభ్యులు, పాల్గొన్నారు.

# నిర్మల్ చేరుకున్న ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్



ఎస్టీ కమిషన్ సభ్యుడికి స్వాగతం పలుకుతున్న కలెక్టర్ జిల్లా అధికారులు

నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 26 అమృత్ తెలంగాణ నిర్మల్ కలెక్టరేట్ చేరుకున్న జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కు, గురువారం రాత్రి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిలలు పూల మొక్కలను అందించి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఏఎస్పీలు రాజేష్ మీనా, సాయికిరణ్, ఆర్డీవో రత్నకళ్యాణి, అధికారులు ఉన్నారు.

# శ్రీహరి రావు,ను ఘనంగా సన్మానించిన మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్.......



కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీహరి రావు,ను తన నివాసంలో ఘనంగా సన్మానించిన మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ దంపతులు



చైర్మన్ వైస్ చైర్మన్ దంపతులను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్చార్జ్ శ్రీహరి రావు

నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 26 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కేంద్రంలోని కూచాడి శ్రీహరి రావు, నివాసంలో గురువారం మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ దంపతులు అప్పల కావ్య, గణేష్ చక్రవర్తి మాజీ డిసిసి అధ్యక్షులు నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీహరి రావు, ను మర్యాదపూర్వకంగా కలిసి శాల్వాతో ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# గిరిజన సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి

## - జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్




కలెక్టరేట్లో అధికారులతో సమావేశమైన ఎస్టీ కమిషన్ సభ్యులు




సమావేశానికి హాజరైన జిల్లా అధికారులు

నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 26 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లాలో షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం రాత్రి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్టీల సామాజిక, ఆర్థికాభివృద్ధికి సంబంధించిన అంశాలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ముఖ్యంగా జిల్లాలోని మారుమూల గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యా, వైద్య సదుపాయాల లభ్యతపై అధికారులను ఆరా తీశారు. ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణలో జాప్యం జరగకుండా వేగవంతం చేయాలని, బాధితులకు సకాలంలో న్యాయం జరిగేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఐటీడీఏ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఫలాలను నేరుగా గిరిజన గూడాలకు చేరవేయడంలో యంత్రాంగం చురుగ్గా వ్యవహరించాలని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో గిరిజనుల సంక్షేమం కోసం చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను వివరించారు. కమిషన్ సూచనల మేరకు గిరిజన ప్రాంతాల్లో సమస్యల పరిష్కారానికి, పథకాల అమలుకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జాతీయ ఎస్టీ కమిషన్ డైరెక్టర్ కళ్యాణ్ రెడ్డి, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్, జిల్లా అటవీ శాఖాధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, సాయికిరణ్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు తగుచర్యలు తీసుకుంటున్నాం : జిల్లా ఎస్పీ



ఆలేరు టౌను :అమృత్ తెలంగాణ: రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకుంటున్నామని యాదాద్రి జిల్లా ఎస్పీ అక్షాంష్ యాదవ్ అన్నారు. ఆలేరు పోలీస్ కార్యాలయాన్ని గురువారం జిల్లా ఎస్పీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత కొరకు వాహనదారులకి అవగాహన కల్పిస్తున్నామన్నారు. సీట్ బెల్ట్ పెట్టుకోవాలన్నారు. ద్విచక్ర వాహనా దారులు, హెల్మెట్ ధరించాలన్నారు. అయినార్లు వాహనాలు నడపవద్దన్నారు. వేసవిలో దొంగతనాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, పెట్రోలింగ్ వాహనాలతో గస్తి ముమ్మరం చేశామన్నారు. స్కూల్ కాలేజీ విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పిస్తున్నామన్నారు. మట్టి ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు తహసిల్దారు పర్మిషన్ తోనే ఇసుక రవాణా జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ, డిఎస్పి శ్రీనివాస్ నాయుడు, సర్కిల్ ఇన్స్పెక్టర్ యాలాద్రి, ఎస్సై వినయ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నుల పండగగా విఠల్ - రుక్మిణి విగ్రహ ప్రతిష్టపన



కుభీర్ : అమృత్ తెలంగాణ: మండలంలోని పార్డి (కే )గ్రామమలో నూతనంగా నిర్మించిన విఠల్ రుక్మిణి ఆలయం లో దేవత మూర్తుల విగ్రహ ప్రతిష్టాపన వేద పండితులు గురువారం ముందుగా ఉదయం వెంకట స్వామి మహారాజ్ దత్త మందిర్ పిప్పల్ గారి చే కలిశా పూజ చేసి అనంతరం బొబ్బుల్ మహారాజ్ బైంసా చే గణపతి హోమ పూజ కార్యక్రమలు కన్నుల పండగగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతితి గా ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్, కాంగ్రెస్ పార్టీ ముధోల్ ఇంచార్జ్ నారాయణ్ రావు పటేల్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ విగ్రహ ప్రతిష్టపనకు పెద్ద మొత్తంలో చుట్టు ప్రక్క ప్రజలు మహిళలు మంగళ హారతులతో భక్తి శ్రద్దాలతో ఫార్డి కే గ్రామంలో మరో పందరి పూర్ గా కొలిశారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు అన్ని చర్యలు తీసుకున్నారు. ఆలయనికి వచ్చిన భక్తులకు తీర్త ప్రసాదాలు, అన్నదానా కార్యక్రమాలు అందించారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే లకు గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు శలవా పూల మాలతో ఘనంగా సన్మాంచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారాయణ్ రావు పటేల్, స్థానిక సర్పంచ్ గంగామణి సత్యనారాయణ, ఆలయ కమిటీ అధ్యక్షులు రాములు,మాజీ ఎంపీపీ లు బోయిడి విట్టల్, నగేష్ మార్కెట్ కమిటీ చేర్మెన్ కళ్యాణ్ బైంసా ఆత్మ కమిటీ చేర్మెన్ సిద్ధం వివేకానంద,మాజీ సహకార సంఘం చైర్మన్ గంగ చరణ్ ,మండల అధ్యక్షులు ఏశాల దత్తు, శంకర్ బషీర్, సాయినాథ్, గులాబ్ చంద్రశేఖర్ పటేల్ ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# గ్రామాల్లో ఉపాది హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి..

కుభీర్ : అమృత్ తెలంగాణ: గ్రామాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి 100రోజులు పని కల్పించేలా కృషి చేయాలని ఉపాది హామీ అధికారులకు స్థానిక సర్పంచ్ మడి ప్రవీణ్ అన్నారు. గురువారం మండలంలోని పార్డి (బి ) గ్రామంలో ఉపాది హామీ పనులను ప్రారంభించి మాట్లాడారా. గ్రామమలో ఉన్న ప్రతి కుటుంబానికి జాబ్ కార్డు కల్గిన వారికి పనులు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విదంగా కూలీలకు పనికి తగ్గట్టుగా కూలి డబ్బులు అందించేలా చూడలన్నారు. దింతో పాటు వ్యవసాయ రైతులకు భూములు చదును చేసుకునేందుకు, పనులను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాది హామీ టెక్నీకల్ అసిస్టెంట్ మహేష్,ఉప సర్పంచ్ పోసాని, వార్డ్ సభ్యులు గ్రామస్తులు కూలీలు తదితరులు ఉన్నారు.

# సూపర్ హాల్ లో నేహాశర్మ కైపెక్కిస్తుందే!



నేహా శర్మ అందాల సరాగాల గురించి చెప్పాల్సిన పనిలేదు. బ్యూటీ సామాజిక మాధ్యమాల్లో వెల్లువలా విరుచుకుపడుతుంది. ఇన్ స్టాగ్రామ్.. ట్విట్టర్ వంటి మాధ్యమాల్లో రెగ్యులర్ గా టచ్ లో ఉంటోంది. నిరంతర ఫోటోషూట్లతో సెల్ఫీ షూట్లతో హీటెక్కిస్తుంటుంది. గడిపేస్తోంది. యూత్లో ఎప్పటికప్పుడుడు చర్చకొస్తుంటుంది. రేర్ గా సిస్టర్ ఐశాశర్మతోనూ ఫోటో సెషన్స్ లో పాల్గొంటోంది. అక్కా-చెల్లి ఇద్దరు కలిసి అందాల దాడికి దిగారంటే? ఆ కథ వేరుగా ఉంటుంది. అయితే ఈసారి అంతటి సాహసానికి పూనుకోలేదు. నేహా శర్మ సోలోగానే అందాల విందు చేసింది. ఇదిగో ఇక్కడిలా ఆరెంజ్ రంగు ఫ్లోరల్ దుస్తుల్లో అందాల ఆరబోతే పనిగా పెట్టుకుంది. క్లీవేజ్ షో సహా థైషో ఆద్యంతం కుర్రాళ్లలో సలపరం పుట్టిస్తుంది. సోపాపై సగం మడిచిన కాలితో కాకలు రేపుతోంది. విరహవేదన భంగిమలో ఆద్యంతం ఆకట్టుకుంటుంది. షోల్డర్ లెస్ ఫ్లోరల్ క్యాజువల్స్ లో నేహా ఆహా అనిపిస్తుంది. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. నేహాశర్మ అభిమానులు ఆద్యంతం ఆసక్తికర కామెంట్లు పోస్ట్ చేస్తూ మరింత హీటెక్కిస్తున్నారు.

# అక్కడా సౌత్ భామలు సత్తా చాటాలంటోన్న రెజీనా!




రెజీనా కసాండ్రా టాలీవుడ్ లో అప్పుడప్పుడు కనిపించినా? కోలీవుడ్ ..బాలీవుడ్ లో మాత్రం బాగానే సినిమాలు చేస్తోంది. రెజీనా కసాండ్రా టాలీవుడ్ లో అప్పుడప్పుడు కనిపించినా? కోలీవుడ్ ..బాలీవుడ్ లో మాత్రం బాగానే సినిమాలు చేస్తోంది. సొంత భాష తమిళం అమ్మడిని బాగా ఆదుకుంది. వచ్చిన అవకాశాల్ని వినియోగిం చుకుని ఖాళీ లేకుండా పనిచేస్తోంది. ఆరేడేళ్లగా బాలీవుడ్ లో నూ సినిమాలు చేస్తోంది. ఇటీవల రిలీజ్ అయిన జాట్ కేసరి చాప్టర్ 2 చిత్రాలతో మంచి విజయాలు అందుకుంది. నటిగా రెజీనా మరింత పరిణతి చెందింది. ఐటం పాటల్లో సైతం అలరిస్తుంది. తాజాగా రెజీనా సౌత్..నార్త్ భామలను ఉద్దేశించి కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకుంది. ఆవేంటో ఆమె మాటల్లోనే. నేను పంజాబీ అమ్మాయి పాత్ర పోషించలేను. పోషించినా అది పరిపూర్ణం కాదు. కానీ ఒక పంజాబీ అమ్మాయి సౌత్ లో ఎలాంటి పాత్ర వచ్చినా పోషించగ లదు. అలాంటి వారిని చాలా క్లోజ్ గా చూసాను. సొంత భాషలో సినిమాలు చేయడం ఏ నటికైనా కంఫర్ట్ గానే ఉంటుంది. కానీ ఒకే భాషకు పరిమితమైతే నటిగా పరిపూర్ణం అయినట్లు కాదు. ఎలాంటి పాత్ర పోషించినా ఆ పాత్ర ప్రభావ వంతంగా ఉండాలి. రెజీనా మంచి పాత్ర పోషించిందని మాట్లాడుకోవాలి. అంత ప్రభావాన్ని చూప గలిగే స్థాయికి చేరుకోవాలనేది నా ఆకాంక్ష. సౌత్ భామలు నార్త్ లో ఎక్కువ సినిమాలు చేయాలని కోరుకుం టున్నాను. అందకు భాష అడ్డంకిగా మారకూడదు. 20 సంవత్స రాలుగా పరిశ్రమలో ఉంటున్నాను. 2018 నుండి హిందీ సినిమాలు చేస్తున్నాను. ఈ ప్రయాణంలో సౌత్ భామలు నార్త్ లో కనిపించింది చాలా తక్కువ.

అక్కడ పరిశ్రమలో మన వాళ్లను చూడాలనుకుంటున్నాను. నేను హిందీలో ప్రావీణ్యం సంపా దించాను. చదవగలను..రాయగలను. కానీ మరింత పర్ఫెక్షన్ కోసం హిందీ ట్యూటర్ కూడా ఉన్నారు. భాషపై ఎంత పట్టుంటే? అంతగా పరిశ్రమలో రాణించగలం అంది.

# అల్లర్ల కేసులో నటి అరెస్ట్... బిగ్ ట్విస్ట్ ఏమిటంటే..?

గత ఏడాది బంగ్లాదేశ్ లో జరిగిన అల్లర్లకు సంబంధించిన కేసులో బంగ్లాదేశ్ నటి నస్రత్ ఫరియాను ఆదివారం పోలీసులు అరెస్ట్ చేశారు.గత ఏడాది విద్యార్థుల ఆందోళనలతో అనూహ్యరీతిలో ప్రధాని పీఠం నుంచి దిగిపోయిన షేక్ హసీనా.. ప్రస్తుతం భారత్ లో తలదాచుకుంటున్న సంగతి తెలిసిందే. ఆ సమయంలో ఆమె పార్టీ అవామీలీగ్ మద్దతుదారులైన హిందూ మైనారిటీలు, వారిప్రార్థనా మందిరాలపై పెద్ద ఎత్తున దాడులు జరిగాయి. ఈ క్రమంలో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ సమయంలో యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత హసీనాపై హత్య సహా పలు అభియోగాలపై కేసులు నమోదయ్యాయి. నాడు ఆమె బంగ్లా నుంచి పారిపోయి భారత్ వచ్చేశారు. ఈ క్రమంలో ఆమె పార్టీ నేతలతోపాటు, సన్నిహితులపైనా హత్య కేసులు పెట్టారు. ఈ సమయంలో ఆమెబయోపిక్ లో నటించిన నటిపైనా కేసు పెట్టడం గమనార్హం.అవును.గత ఏడాది బంగ్లాదేశ్ లో జరిగిన అల్లర్లకు సంబంధించిన కేసులో బంగ్లాదేశ్ నటి నస్రత్ ఫరియాను ఆదివారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఆదివారం ఉదయం ఢాకా నుంచి థాయిలాండ్ కు వెళ్తుండగా.. షాజలాల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లోని ఇమ్మిగ్రేషన్ చెక్ పాయింట్ వద్ద ఆమెను అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు! ఈ సందర్భంగా స్పందించిన ఢాకా ఎయిర్ పోర్ట్ ఇమ్మిగ్రేషన్ యూనిట్ వర్గాలు.హసీనా దేశాన్ని వదిలి పారిపోయిన సమయంలో జరిగిన అల్లర్లలో ఆమెపై హత్యాయత్నం కేసు నమోదయ్యిందని, అందులో భాగంగానే అధికారులు ఆమెను కస్టడీలోకి తీసుకున్నారని తెలిపాయి.



నేహామాలిక్ హాట్ ఇన్ వైట్

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com